# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్


# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 07-09-2021**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-09-07 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2021-09-08 | 2021-09-09 | 2021-09-10 | 2021-09-11 | 2021-09-12 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 12.0 | 8.0 | 2.0 | 7.0 | 10.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 33.8 | 35.5 | 35.6 | 35.3 | 35.8 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 24.8 | 25.6 | 26.0 | 25.0 | 25.6 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 76 | 72 | 72 | 75 | 75 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 53 | 45 | 44 | 45 | 44 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 14.0 | 15.0 | 14.0 | 15.0 | 15.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 250 | 250 | 280 | 280 | 280 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 7 | 6 | 7 | 6 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రత 33-36 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 24-26 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుతం వర్షం కురిసే అవకాశం ఉన్నందున నేలలో తగినంత తేమ ఉన్న చోట్ల రైతులు ఉలవ, అలసంద, అనుము పంటలు విత్తుకొనుటకు అనుకూలం.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

ప్రస్తుతం వేరుశనగలో ఆకుమచ్చ ఆశించడానికి అనుకూలం. నివారణగా ప్రోపికోనజోల్ 1 మి.లీ./లీ. నీటికి చొ.న. పిచికారి చెయ్యాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుతం వరి నాట్లు వేసుకొంటున్న రైతులు ప్రధాన పొలంలో కాండం తొలుచు పురుగు ఆశించకుండా నారు చివర్లు త్రుంచి నాట్లు వేసుకోవాలి. సుడిదోమ ఆశించకుండా ప్రతి 2 మీటర్లకు 20 సెం.మీ. కాలి బాటలు వదలి నాటుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో కాండం తొలుచు పురుగు మరియు ఆకుముడత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. • ప్రస్తుతం జిల్లాలో డ్రమ్ సీడర్ తో నేరుగా వరి విత్తే రైతులు విత్తిన 3-5 రోజులప్పుడు కలుపు నివారణగా పైరజోసల్ఫ్యురాన్ఇథైల్ ఎకరాకు 80 గ్రా. చొప్పున ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావణాన్ని 20 కిలోల ఇసుకలో కలిపి సమానంగా వెదజల్లుకోవాలి. |
| వేరుశనగ | • ప్రస్తుతం తేమ ఉన్నచోట్ల పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం మొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. |
| హార్స్ గ్రామ్ | సెప్టెంబరు మాసం ఉలవ పంట విత్తుకొనుటకు అనుకూలం. ఉలవ పంట విత్తే రైతులు పి.డి.ఎం.-1, వి.జెడ్.ఎం.-1, పి.హెచ్.జి.-9, పి.హెచ్.జి.-62 వంటి రకాలను ఎన్నుకొని విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తు దూరం వరుసల మధ్య 30 సెం.మీ. మరియు మొక్కకు మొక్కకు మధ్య 10 సెం. మీ. ఉండేలా చూడాలి. |
| మైజ్ | ప్రస్తుతం మొక్కజొన్న మరియు ఇతర గడ్డి జొన్న వంటి పంటలలో కత్తెర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా లార్విన్ 1 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| టమోటా | ప్రస్తుత వాతావరణం టమోటలో ఎండు మరియు వడలు తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా మాంకోజెబ్ 3 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |
| వంకాయలు | ప్రస్తుత వాతావరణం వంగలో కాయ మరియు కొమ్మ తొలుచు పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా పురుగు ఆశించిన కాయలు, కొమ్మలను త్రుంచి, తీసి నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి. లీ. /లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |